# అధ్యాయము 1

# ప్రోత్సాహము

## వందనములు (1:1, 2)

**[1]మన తండ్రియైన దేవునియందును ప్రభువైన యేసుక్రీస్తునందును ఉన్న థెస్సలొనీకయుల సంఘమునకు పౌలును, సిల్వానును, తిమోతియును శుభమనిచెప్పి వ్రాయునది. [2]తండ్రియైన దేవుని నుండియు ప్రభువైన యేసుక్రీస్తునుండియు కృపయు సమాధానమును మీకు కలుగునుగాక.**

**వచనములు 1, 2.** 1 థెస్సలొనీకయుల వలె వందనములు ఉన్నవి, అయితే ఇక్కడ పౌలు **మన** (ἡμῶν, *hēmōn*) అని **తండ్రి** అనే దానికి ముందు చేర్చెను (πατήρ, *patēr*) (1 థెస్సలొనీకయులకు 1:1 పైని చర్చ చూడుము). "సారుప్యత కాకపోయినా, యేసుక్రీస్తు దేవునితో సమంగా ఉంచబడినాడు" అని A. T. Robertson వ్రాసెను. 2 థెస్సలొనీకయులు 1:2లో కనిపించు ἀπό (*apo*, నుండి) అను విభక్తి, తండ్రి మరియు కుమారుడు కృపయు మరియు సమాధానమునకు ఉత్పత్తి తలగా మరియు మూలముగా సూచించుచున్నవి అనుదానిని కూడా Robertson గమనించెను.[1]

## థెస్సలొనీకయుల ఓర్పుకు కృతజ్ఞత (1:3, 4)

**[3]సహోదరులారా, మేమెల్లప్పుడు మిమ్మునుగూర్చి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు బద్ధులమైయున్నాము. ఇది యుక్తమే; ఏలయనగా మీ విశ్వాసము బహుగా అభివృద్ధి పొందుచున్నది. మీ అందరిలో ప్రతివాడును ఎదుటవానియెడల చూపు ప్రేమ విస్తరించుచున్నది. [4]అందువలన మీ హింసలన్నిటిలోను, మీరు సహించుచున్న శ్రమలలోను, మీఓర్పును విశ్వాసమును చూచి, మేము దేవుని సంఘములలో మీయందు అతిశయపడుచున్నాము.**

**వచనము 3.** రెండు పత్రికల మధ్యనున్న పోలికలు ఈ వచనము వరకు కొనసాగుతుంది. 1 థెస్సలొనీకయులలో 1:2, 3 వారిని గూర్చి దేవునికి కృతజ్ఞతలు తెలిపెనని, ఇక్కడ కూడా తెలుపుతున్నాని, పౌలు చెప్పెను. మరింత ప్రత్యేకముగా,

1 థెస్సలొనీకయులకు 1:3లో, వారియొక్క విశ్వాసముతోకూడిన పని, ప్రేమతో కూడిన ప్రయాస, మరియు నిరీక్షణతో కూడిన ఓర్పును గూర్చి పౌలు మాట్లాడెను. ఇక్కడ వారి యొక్క **విశ్వాసము బహుగా అభివృద్ధిపొందుచున్నది** మరియు వారి **ప్రేమ . . . పెరుగుతున్నది** అని అతడు చెప్పెను, మరియు వారు ఓర్పును చూపుతున్నారని అతడు నిశ్చయించెను. అందువలన, సహనమును ప్రోత్సహించు నిరీక్షణ ఇంకను వారిలో ఉన్నది. వారు పెరుగుట మరియు పరిపక్వత పొందుట మనము చూడగలము. వాస్తవానికి, 1 థెస్సలొనీకయులకు 3:10-12లో అతడు చేసిన ప్రార్థనకు జవాబు వచ్చినదని అతడు చెప్పుచున్నాడు. మరింతగా, ఈ ప్రేమ [వారి] ప్రతి ఒక్కరిలో ఉందని, మొదటి పత్రికలో గద్దించుటకు అతడు బలవంతముపెట్టబడిన వారిలో కూడా ఉందని అతడు దానిని సహజపరచెను. గద్దించుట తిరస్కారము కాదు. మారుమనస్సు పొందుటకు అనేక వివిధ నిబంధనలను మరల మరలా తిరస్కరించినప్పుడు మాత్రమే ఒకడు సహవాసమునుండి తిరస్కరించబడును (తీతుకు 3:10, 11).

ఈ సహోదరుల కొరకు ప్రార్థించవలెనను పౌలు బాధ్యత యొక్క భావనను కూడా గమనించండి: **మనము తప్పక ఎప్పుడు దేవుని కృతజ్ఞతలు చెల్లించవలెను.** గంభీరమైన బాధ్యతను సూచించే ఒక పదమును అతడు ఉపయోగించెను. “మనము తప్పక” అనునది ὀφείλω (*opheilō*) నుండి వచ్చినది, దాని అర్థము “డబ్బు వలె, రుణపడియుండుట, లూకా 7:41; కొన్ని విషయములు చేయుటకు ఒకని బాధ్యత క్రిందనుండుట.”[2] పౌలు దేవుని స్తుతించుటకు, థెస్సలొనీకయులకు, మరియు వారియొక్క పెరుగుతున్న విశ్వాసమునకు మరియు ప్రేమకు వందనములు తెలుపుటకు రుణపడియుండెను.

పౌలు అంత బాధ్యత కలిగియుండుటకు ఖచ్చితముగా ప్రేమ అతనిని బలవంతము చేయుటయే కారణము (2 కొరింథీ. 5:14). మనము అదే ప్రేమ కలిగియున్నప్పుడు, మనము కూడా అదే బాధ్యతను కలిగియుంటాము.

**వచనము 4.** ఇతర దగ్గరనున్న సహోదరులతో పౌలు సంబంధమును కలిగియుండగా - ఒకవేళ కొరింథి మరియు తను పనిచేసిన చుట్టుపక్కల ప్రాంతాలతో - థెస్సలొనీకయులను గూర్చి అతడు ఎంత గర్విస్తున్నాడో అతడు ఇతరులకు తెలిపెను: **దేవుని యొక్క సంఘముల మధ్యలో . . . మేము మీ గురించి గర్వముగా మాట్లాడుతున్నాము.** వీరు అనుకరణకు యోగ్యులని అతడు వారిని బహుశా సుచిస్తుండవచ్చు. “గర్వముగా మాట్లాడుట,” లేదా హెచ్చించుకొనుట, అనునవి క్రొత్త నిబంధనలో ఇక్కడ మాత్రమే ఉపయోగించబడిన ἐγκαυχάομαι (*egkauchaomai*) నుండి అనువదించబడినది. “ఇది రెండు పదబంధములను *en* (in) నిర్దేశిస్తుంది, ముందుది అతిశయాస్పదమును పేర్కొనును మరియు తరువాతది అతిశయ స్థానమును పేర్కొనును.”[3] థెస్సలొనీకయులు *ఆస్పదముగా* ఉండవలెనని మరియు ఇతర సంఘములు\సమావేశములు అతిశయము ఎక్కడ జరుగుతుందో ఆ

స్థానముగా ఉండవలెను అని Robert L. Thomas భావించెను.

ఆయన అతిశయించిన థెస్సలొనీకయుల యొక్క ప్రత్యేకమైన లక్షణాలు ఎంటటే వారి యొక్క సహనం - చురుకుదనం మరియు ధైర్యం - మరియు వారి **విశ్వాసము - హింసలన్నిటిలోను మరియు శ్రమలన్నిటిలోను కూడా -** దేవుని యందు ఆధారపడడం మరియు నమ్మికయుంచడం (1:6 చూడండి). మీ "సొంతదేశస్థులవలన," వారు శ్రమలను అనుభవించారని 1 థెస్స 2:14 చెప్తుంది కానీ, వారి హింసలు మొదట యూదుల చేత పురికొల్పబడిన సంగతి మాకు తెలుసు (అపొ. 17:1-9 చూడండి). ఈ వచనములో ఉపయోగించబడిన క్రియ వలన స్పష్టం చేయబడింది, **సహనం** అని అనువదించబడింది, పౌలు పత్రికను వ్రాసేటప్పటికి ఇంకా వారు శ్రమలను అనుభవిస్తూనే ఉన్నారు. అయితే, శ్రమలలో కూడా వారు ధైర్యముగా ముందుకు కొనసాగిపోయారని ఒత్తి చెప్తుంది.

పౌలు మార్పు చెందాలన్న సమస్యల గురించి మాట్లాడే ముందు వారి జీవితాల్లో గల అనుకూల పరిస్థితులను మెచ్చుకోడానికి ఏ అవకాశాన్ని కూడా వదులుకోలేదు. అందుచేత, ఆయన దిద్దుబాట్లను (2:1-3; 3:6-15) అంగీకరించడానికి గల అవకాశాలకు మరెక్కువ ప్రాముఖ్యత ఉంది.

వివిధ స్థానిక సంఘాలను పౌలు "దేవుని యొక్క సంఘాలు" (లేదా "దేవుని సంఘాలు"; NIV) అని పిలచాడు. ఆయన కొరింథీ, ఏథెన్సు, బెరయ, మరియు ఇతర సంఘాలను గూర్చి వివరించాడు, కానీ ఈ పేరు నామవాచకములు కాదు. అనేక అనువాదాలలో churches అను ఆంగ్ల పదములో పెద్ద అక్షరం (C) లేకపోవడం గమనించండి. బదులుగా, ఈ వాక్యము వర్ణనారూపకమైనదిగా ఉంది మరియు ఇది వారు ఎవరి స్వాధీనమైయున్నారో సూచిస్తుంది: వారు దేవునికి చెందినవారు. రోమా. 16:16లో వినియోగించబడిన "క్రీస్తు సంఘాలు" అని చెప్పబడినదానిలో కూడా అదే నిజం. స్థానిక సంఘాలలోని దేవుని ప్రజలను వివరించడానికి ఈ రెండు కూడా వాక్యమర్గాలు.

## దేవుని న్యాయమైన తీర్పు మరియు క్రీస్తు రెండవ రాకడ (1:5-10)

**5దేనికొరకు మీరు శ్రమపడుచున్నారో ఆ దేవుని రాజ్యమునకు మీరు యోగ్యులని యెంచబడు నిమిత్తము, మీరిట్లు ఓర్చుకొనుట దేవుని న్యాయమైన తీర్పునకు స్పష్టమైన సూచనయైయున్నది. 6-8ప్రభువైన యేసుతన ప్రభావమును కనుపరచు దూతలతోకూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే. 9-10ఆ దినమున తన పరిశుద్ధులయందు మహిమపరచబడుటకును, విశ్వసించినవారందరియందు**

**ప్రశంసింపబడుటకును, ప్రభువు వచ్చినప్పుడు అట్టివారు ఆయన సముఖమునుండియు ఆయన ప్రభావమందలిమహిమనుండియు పారదోలబడి, నిత్యనాశనమును దండన పొందుదురు. ఏలయనగా మేము మీకిచ్చిన సాక్ష్యము మీరు నమ్మితిరి.**

**వచనము 5.** థెస్సలొనీకయులు పొందిన "శ్రమలు మరియు బాధలు" **దేవుని న్యాయమైన తీర్పునకు స్పష్టమైన సూచనయైయున్నది**, మరియు **దేవుని రాజ్యమునకు** వారు **యోగ్యులుగా యెంచబడుటను** సూచిస్తుంది. "స్పష్టమైన సూచన" ἔνδειγμα (*endeigma*) అను గ్రీకు పదం నుండి వెలువడింది. క్రొత్త నిబంధనలో ఇక్కడ మాత్రమే ἔνδειγμα (*endeigma*) కనిపిస్తుంది, దీనికి సంబంధించిన ἔνδειξις (*endeixis*, "ముందుకు చూపించడం") అను పదము రోమా. 3:25, 26; 2 కొరింథీ. 8:24; మరియు ఫిలిప్పీ 1:28లో ఉన్నది.[4]

ప్రస్తుత శ్రమలు మరియు బాధలు అను ధృవీకరణ ఒకడు తుదకు రక్షించబడతాడు అనేది ఆత్మీయత లేని వ్యక్తికి వింతగా కనబడుటను సూచిస్తుంది. "శ్రమలు తీర్పు దినమందు పరలోకంలో చేర్చబడుటకు శ్రమలనేవి హామీ ఇస్తాయని మీ ఆలోచనా?" అని అయన కేకలువేయాలనుకొంటాడు. సమాధానం అవును. ప్రాథమికంగా, పౌలు చెప్పేది అదే.

క్రీస్తు "వలన" శ్రమలు మరియు నింద అనేవి దేవుని దీవెనకు చిహ్నాము (మత్తయి 5:11, 12). ఈ విషయాలు నిజమైనప్పుడు, క్రైస్తవులకు "పరలోకమందు ఫలము" అధికమగుతుందనడానికి రుజువు (మత్తయి 5:12). థెస్సలొనీకయుల వలె మనం శ్రమలను *అనుభవించినప్పుడు* ఈ ఆమోదం నిజమౌతుంది.

అలాంటి శ్రమలు కొన్నిసార్లు శారీరకమైనవిగా, మరికొన్నిసార్లు మానసికమైనవిగా క్రైస్తవులకు తప్పనిసరిగా ఉంటాయని మొదటి థెస్సలొనీకయులకు 3:3 మరియు 2 తిమోతి 3:12 రూఢీపరచబడింది. కొన్నిసార్లు ఈ బాధలు మనల్ని శ్రమపొందిన క్రీస్తు దగ్గరకు తీసుకువస్తాయి అని పౌలు కూడా చెప్పాడు (కొలస్సి. 1:24). నిజానికి, ఈ శ్రమ రక్షించుటకు సిలువలో క్రీస్తు పడిన శ్రమతో చేర్చబడదు, కానీ క్రీస్తు శరీర అవయవములు బాధపడుచున్నప్పుడు ఆయన కూడా బాధపడుతున్నాడు. ఆయన అవయవములు లేదా సంఘము సహించవలసిన శ్రమలు "క్రీస్తు బాధలలో" అనగా అంత్య తీర్పు దినమందు ఆయన ప్రజలకు రక్షణ కలుగించబోవు వాటిలో భాగము.

ఆయనతో కలసి పరిశుద్ధులందరి యొక్క సమావేశమును సాధించుటకు థెస్సలొనీకయులు దేవుని రాజ్యము కొరకు శ్రమబొందుచున్నారని పౌలు ఈ వాక్య భాగంలో చెప్పాడు. మరోచోట, శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను కలుగజేస్తుంది అని పౌలు చెప్పాడు (రోమా. 5:3, 4). అది మనలను శుద్ధీకరిస్తుంది మరియు సిద్ధపరుస్తుంది అని పేతురు చెప్పాడు (1 పేతురు 1:6, 7).

థెస్సలొనీకయులు వారు చేస్తున్న విధంగానే నమ్మకంగా కొనసాగితే, దేవుని రాజ్యమునకు యోగ్యులుగా యెంచబడతారు. దేవుడు మనలను క్లిష్ట

పరిస్థితుల్లోనడిపిస్తాడనే సత్యం ఆయన తీర్పు న్యాయమైనది, ఆయన ఈ యుద్ధంలో మన ప్రక్కన ఉన్నాడు, మరియు ఆయన వచ్చినప్పుడు లెక్కలు సరిచేస్తాడు అనడానికి రుజువు. అన్యాయం ఎల్లప్పుడు పాలించలేదు (వచనములు 6-8; ప్రసంగి 3:16, 17). దేవుని రాజ్యమునకు భూలోక ప్రతిరూపము ఉన్నది, అదియే సంఘము (మత్తయి 3:2), కానీ దాని యొక్క సంపూర్ణ నెరవేర్పు మాత్రం క్రీస్తు శత్రువులను జయించినప్పుడు (1 కొరింథీ. 15:26) మరియు త్రియేక దేవుడు పైలోక రాజ్యంలో మహోన్నతమైన పాలన చేస్తాడు. పైలోక రాజ్యము (ఇక్కడ ప్రస్తావించబడిన) క్రీస్తు రెండవ రాకడ మరియు తీర్పు తరువాత సంపూర్ణంగా నెరవేర్చబడుతుంది (వచనములు 6-8).

1940లో "యుద్ధ ప్రయత్నమునకు మద్దతు" చేయవలసినప్పుడు సేవలు చేయడానికి ప్రవేశమును తిరస్కరించబడిన విధానమును బట్టి వేదనచెంది మరియు బదులుగా సేవలు చేయడానికి మరియు దేశం కోసం చనిపోడానికి సైతం అర్హమైనవాడిగా లెక్కించి ఆనందించిన దేశభక్త యువకుడిని జ్ఞాపకం చేసికొంటూ శ్రమలో ఆనందించే ఆత్మను పొందుకోవచ్చు. క్రైస్తవులు యుద్ధంలో ఉన్నారు, మరియు మనం కష్టాలను భరించుస్తున్నాము అంటే క్రీస్తు అను మన సేనాధిపతి మనతో ఉన్నాడు మరియు మనలను రక్షించి ముందుకు కొనసాగిస్తాడు. ఆయన సైన్యంలో సేవ చేయడం మరియు ఆ గొప్ప కారణం కొరకు శ్రమపొందడం మన హక్కుగా భావించాలి.

**వచనములు 6-8.** ఆ అనుమితి ఏంటంటే దేవుడు **న్యాయవంతుడు** మరియు అందుచేత న్యాయమును జరిగించడం ఆయనకు సరైనది. న్యాయంగా ఉండడం అంటే ఇతరులకు వారి అర్హతను బట్టి లేదా విలువను బట్టి వారికి ఇవ్వడం. న్యాయవంతుడు అతని మాటను ప్రతికూలంగా మరియు నిశ్చయంగా కూడా ఉంచుతాడు. న్యాయవంతుడి వలె, దేవుడు కూడ, ఆయన మాటను నేరవేర్చుతాడు. అందుచేత, ఆయన వాగ్దానం చేసిన విధంగా (రోమా. 12:19), అవిధేయులను శిక్షిస్తాడు. పశ్చాత్తాపము కోరని పాపమును దేవుడు శిక్షించడు అనుట ఒక ఘోరమైన తప్పిదము (రొమా. 11:22తో పోల్చండి).

ఒక దినము పుస్తకము సమతుల్యమౌతుంది, మరియు అంతిమ తీర్పులో అది అలా జరిగినప్పుడు, ఆయన థెస్సలొనీకయులను మరియు ఇతర క్రైస్తవులను **శ్రమపరచు వారికి** ఆయన **శ్రమని తిరిగ చెల్లించుతాడు**. థెస్సలొనీకయులను శ్రమపెట్టువారికి తండ్రియైన దేవుడు మరింత శ్రమలను వారిమీదికి రప్పిస్తాడు. వారు "నిత్యనరకాగ్ని"తో వారిని శిక్షిస్తాడు (వ. 9). గ్రీకు పదం ἀνταποδίδωμι (*antapodidōmi*) అంటే "తిరిగి చెల్లించడం" లేదా అక్షరార్థంగా "తిరిగి ఇచ్చేయడం." David J. Williams చెప్పాడు, "ఇది అక్షరార్థ రూపం. . . మరియు దేవుని న్యాయం శిక్ష విధించుటను మరియు నిర్మూలన చేయుటను గూర్చి మాట్లాడుతుంది, ఇది విశ్రాంతిని ఇస్తుంది, మరియు బాధపెట్టువారిని బాధపెడుతుందనడంలో సందేహం

లేదు."[5]

దేవుడు న్యాయవంతుడిగా అనీతిగా జీవించువారిని ఆయన శిక్షిస్తాడు. ఆ నియమానికి ఒకేఒక మినహాయింపు ఉంది: అన్యాయములకు క్రైస్తవుల యొక్క శిక్ష క్రీస్తు ద్వారా భరించబడింది (1 పేతురు 2:23, 24).

దేవుడు అవిధేయులకు "శ్రమను తిరిగి చెల్లిస్తాడు," కానీ అవిదేయుల చేత బాధపడు (హింసించబడు) థెస్సలొనీయ క్రైస్తవులకు ఆయన వారికి వ్యతిరేకంగా చేస్తాడు. బల్లలు త్రిప్పివేయబడతాయి లేదా తలక్రిందులు చేయబడతాయి, మరియు ఆయన (క్రైస్తవులకు) **విశ్రాంతిని అనుగ్రహిస్తాడు**. "విశ్రాంతి"కి గ్రీకు పదం ἄνεσις (*anesis*) అంటే విశ్రాంతి, బాధ నుండి, ఒత్తిడి నుండి లేదా వివాదం నుండి విముక్తి అని అర్థం (2 కొరింథీ. 2:13తో పోల్చండి). "విశ్రాంతి" అనేది **మనకు కూడా** ఇవ్వబడుతుంది అని పౌలు చెప్పాడు. అంటే, అది పౌలుకు మరియు ఆయన సహచరులకు ఇవ్వబడుతుంది. వారు కూడా "శ్రమలు" పొందారని స్పష్టంగా చెప్పబడింది. **ప్రభువైన యేసు వచ్చినప్పుడు** ఇవన్నీ జరుగుతాయి లేదా వస్తాయి. ఆయన ఇప్పుడు పరలోకంలో రహస్యముగా ఉంచబడ్డాడు లేదా మరగుపరచబడియున్నాడు మరియు కాలము సమాప్తమైన తదుపరి వారు ఆయనను బహిర్గతపరుస్తారు లేదా ప్రత్యక్షపరుస్తారు. వాస్తవానికి, ఈ ప్రత్యక్షత, ఆయన రెండవ రాకడను సూచిస్తుంది. ఆయన కనబడుటలేదు, కానీ ఆయన మరల వచ్చినప్పుడు, "ప్రతి నేత్రము ఆయనను చూచును" (ప్రకటన. 1:7). 1 థెస్సలొనీక ప్రతికలో ప్రతి అధ్యాయము ఈ అంశమును గూర్చి చర్చిచబడుతుంది మరియు ఇప్పుడు అధ్యాయము 1లో కూడా కనిపిస్తుంది.

ఆ రాకడను గూర్చి, పౌలు మూడు మాటలు చెప్పాడు. మొదట, అది **పరలోకము నుండి,** మేఘమండలము నుండి కనిపించేట్లుగా క్రిందికి దిగి వస్తున్న యేసును సూచిస్తుంది (అపొ. 1:11; 1 థెస్స. 1:10). రెండవదిగా, క్రీస్తు **మండుచున్న అగ్నితో** వస్తాడు (నిర్గమ. 3:2; యెషయా 66:15, 16; 2 పేతురు. 3:10తో పోల్చండి). "మండుచున్న అగ్ని" (πυρὶ φλογός, *puri phlogos*) అవిధేయులకు వ్యతిరేకంగా ప్రభావమునకు మరియు ప్రతీకార న్యాయమునకు చిహ్నంగా కనబడుతుంది. అది శుద్ధీకరణ చిహ్నం కంటే ఎక్కువ. Thomas వ్రాసాడు, "ఒకవేళ ఈ పద సమూహము, శుద్ధీకరణ ప్రభావము ఖచ్చితంగా సూచిస్తే, వచనము 7 కంటే వచనము 8కు సాధారణ బంధంను కనుగొంటుంది."[6] మూడవదిగా, **శక్తివంతమైన తన దూతలతో** ఆయన వస్తాడు. వారు పౌలు ద్వారా 1 థెస్సలొనీకయులకు 3:13లో మరియు యూదా 14లో చెప్పబడిన "పరిశుద్ధులు." ఈ వచనములో, వారు "శక్తివంతమైన" వారన్న సత్యమును ఆయన ఒత్తి చెప్పాడు. స్పష్టంగా, వారిని దేవాదూతలుగా లేదా ప్రతినిధులుగా చేసిన దేవుడు వారి శక్తి యొక్క మూలం.

యేసు మేఘమండలములో తన పరిశుద్ధ మరియు శక్తివంతమైన దూతలతో మండుచున్న అగ్నిలో వచ్చుటను ఈ సంఘటన చూస్తుంది. ఇది ఒక చిరస్మరణీయ

మరియు గంభీరామైనదిగా ఉంటుంది. థెస్సలొనీకయుల ప్రియులు వాటి నుండి తప్పిపోవడం వారికి ఇష్టం లేదనడంలో ఆశ్చర్యపడనక్కర లేదు!

ఈ వాక్యభాగమును 1 థెస్సలొనీకయులకు 4:16తో ఒకరు పోల్చినప్పుడు పౌలు దేవుని ఆజ్ఞను అనగా "ప్రధానదూత శబ్దము" లేదా "దేవుని బూర"ను గూర్చి చెప్పుటలేదు; కానీ, ఆయన చెప్పినట్లుగానే, ఇవన్నీ వినబడతాయి.

ఆయన రెండవ రాకడలో యేసు **ప్రతీకారం గూర్చి వ్యవహరిస్తాడు.** ఆయన "ప్రతీకారం తీసుకుంటాడు" (KJV), మరియు ఆయన "న్యాయం చేస్తాడు" (NEB). "ప్రతీకారమునకు" గ్రీకు పదం ἐκδίκησις (*ekdikēsis*), అంటే "న్యాయం నుండి వెలువడేది; మానవ ప్రతీకారమునకు సంబంధించినది కాదు . . . గాయపడిన భావన. ప్రతీకారేచ్ఛ అనేది లేదు."[7] "న్యాయం" అనే పదం ఏ మూలం నుండి వచ్చినదో అదే మూలం నుండి *ekdikēsis* వచ్చినది. న్యాయం అంటే ఈ సందర్భంలో చర్చించబడినదే (వ. 6 చూడండి). ప్రతీకారేచ్ఛ ప్రతీకారం ఆలోచన కాదు, కానీ బదులుగా న్యాయ పరిపాలన. లూకా 18:3, 7లో కూడా అదే పదం ఉపయోగించబడింది.

ఆయన వచ్చినప్పుడు ఎలాటి వ్యక్తులను ఆయన శిక్షిస్తాడు? **దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారిని.** "దేవుని నెరుగనివారికి" అను పదసమూహము τοῖς μὴ εἰδόσιν θεὸν (*tois mē eidosin theon*), దేవుని ఉగ్రతను పొందుకొనే ప్రజలను గూర్చి వివరిస్తుంది. Robertson పదసమూహమును "పరిపూర్ణ క్రియాశీల అసమాపక యొక్క చతుర్థీ విభక్తి బహువచనము *eidos*" అని పిలచాడు. పౌలు మనసులో అన్యులు ఉన్నారని ఆయన అనుకొన్నాడు (1 థెస్స. 4:1-5), మరియు "సువార్తకు విధేయత చూపని" అను వేరే పదసమూహము అవిశ్వాస యూదులను సూచిస్తుంది.[8]

ఒక సమూహము అన్యులు మరొక సమూహము యూదులు అని చెప్పిన Robertson ఉద్దేశం సరియైనదేనా? అయ్యుండవచ్చు, కానీ ఖచ్చితంగా మనం చెప్పలేము. (దేవుడ్ని) ఎరుగని యూదులు చాలా మంది ఉన్నారని చెప్పబడింది (యోహాను 8:55). నిజమైన అర్థంలో "ఆయనను ఎరగడం" అంటే రక్షించబడడం (యోహాను 17:3). మరొక వైపు, అన్యులు కొన్నిసార్లు "అవిధేయులుగా" పిలువబడ్డారు (రోమా. 11:30). కాబట్టి పౌలు మనసులో రెండు గుంపులు ఉన్నాయని మనం ఖచ్చితంగా చెప్పలేము. దేవుని పూర్తిగా విధేయత చూపని వారందరిని గురించి వివరించుటకు ఒక హెబ్రీ రకమైన సమాంతరమును ఆయన ఉపయోగించియుండవచ్చు. సువార్తకు విధేయత చూపని వారిని కూడా దేవుని గూర్చి తెలియని వారు అని ఈ వాక్యభాగంలో అనువదించవచ్చు. మనం ఒకటి లేదా రెండు గుంపులను గూర్చి మాట్లాడుతున్నా సరే, వీక్షణంలో ఉన్నవారందరూ శిక్షించబడతారు అని అర్థం.

**వచనములు 9, 10. దండన పొందుట** వచనము 8లో చర్చించబడిన గ్రీకు పదం నుండే వస్తుంది, పూర్తి న్యాయ పరిపాలనను సూచిస్తుంది. మరో మాటలలో, పాపం

శిక్షించబడకుండా పోదు (హెబ్రీ. 2:1-4 చూడండి). ఎలాటి శిక్ష ఉంటుంది? అది **నాశనం** (ὄλεθρος, *olethros*) అని పౌలు చెప్పాడు. ఈ సమయంలో కొంతమంది అనగా యెహోవా సాక్ష్యులు, ఇలా చెప్తారు, అవిధేయులందరు నాశనం చేయబడతారు ఉనికిలో లేకుండా హతమౌతారని దీని అర్థం. అయితే, ఈ అర్థం వాక్యంలో లేదు. J. E. Frame చెప్పాడు, *olethros* అంటే దుష్టులు హతమార్చబడతారని పౌలు చెప్పలేదు (మరణము తరువాత కూడా వారు ఉనికిలో ఉంటారు . . .) కానీ క్రీస్తు నుండి వారు వేరుపరచబడడం.[9] దీనిని పౌలు 1 కొరింథీ. 5:5లో ఉపయోగించిన *olethros*తో పోల్చండి, అక్కడ ప్రభువు దినమందు అతని ఆత్మ రక్షింపబడునట్లు వ్యభిచారస్తుల శరీరేఛ్చలు "నశించుటకై" సాతానునకు అప్పగింపవలెను అని చెప్పబడింది. ఒకవేళ పౌలు తన శరీరము "ఉనికిలో లేకుండపోవుట" గూర్చి మాట్లాడినట్లైతే, మానవుడు చనిపోయేవాడు, మరియు ప్రభువు దినమందు రక్షించబడునట్లు మారుమనసు పొందుటకు అవకాశం లేకపోయేది. "నాశనం," అంటే తనకు మారుమనస్సు కలిగించు అతని శరీరంలో కొంత బాధను గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు.

మనం, కూడ, "నాశనమును" లేదా "విధ్వంసమును" హతమార్చుట అని కాకుండా చాలా విధాలుగా వాడతాము. వాస్తవంగా, ఒక కారు శిధిలాలలో "నాశనం" అయినప్పుడు అక్కడ ఏమీ మిగల్లేదు అంటే వినాశనం అని కాదు మన అర్థం. మన అర్థం ఏంటంటే, అది తయారు చేయబడిన కారణమును అది చేయలేనంత విధంగా నాశనం అయిపోయింది. ఈ వాక్యభాగంలో కూడా "నాశనం" అంటే అదే అర్థం. మానవుడు, పాపం ద్వార, తనను "పాడుచేసుకొన్నాడు" మరియు నిత్యంగా అలా పధనావస్తలో నిలచిపోయే స్థితిలోకి ఆయనను పంపుట ద్వారా దేవుడు ఆయనను శిక్షిస్తాడు (1 థెస్స. 5:3 పై వ్యాఖ్యానం చూడండి).

ఆ నాశనము **నిత్యమైనదిగా** (αἰώνιος, *aiōnios*) వివరించబడింది. తీర్పు తరువాత కాలము "ఎల్లప్పుడు" కొనసాగుతుంది గనుక (1 థెస్స. 4:17). ఈ "నాశనము" ముగింపు-లేనిదని మనకు తెలుసు. ఇప్పుడు, ఒకవేళ ఈ నాశనం వినాశనం లేదా ఉనికి నుండి బయటకు వెళ్లిపోవడమైతే, అప్పుడు "నిత్యము" అనేది దానిని సవరించడానికి ఉపగించబడలేదు ఎందుకంటే ఉనికిలో నుండి శాశ్వతంగా బయటకు పోయేడి అసలు ఉండడు అని Marvin R. Vincent చెప్పిన మాట సరైనది.[10]

బదులుగా, అవిధేయులు తరచు నాశన స్థితిలోనే ఉంటారు అను ఆలోచన. మత్తయి 25:46 లాంటి వాక్యభాగంలో చెప్పబడిన "నిత్యజీవము"నకు ఇది వ్యతిరేకము. ఒక స్థితి మాత్రం నాణ్యత కలిగినది అదే భాగ్యస్థితి దానినే కేవలం "జీవితం" అని పిలవబడే హక్కు ఉంది. వేరేది వినాశన స్థితి దానిలో ఇది ఉనికి కలిగి ఉంది, కానీ నాశనమైన స్థితిలో ఉంది కాబట్టి జీవితం అని పిలువబడే హక్కు లేదు. ఇది కేవలం నాశనం లేదా "విధ్వంసం" అను శాశ్వత స్థితి.

క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు అవిధేయులకు ఆయన ఇచ్చు శిక్షకు మనం ఇక్కడ

వేరే విధానం చూస్తాం. **ప్రభువు సముఖమునుండి పారద్రోలబడుటను** సూచిస్తుంది. వారు దేవుని సముఖము నుండి నిషేధించబడతారు. మత్తయి 7:23 మరియు 25:41లో, "నా యొద్దనుండి పొండని," ఆయన చెప్తాడని క్రీస్తు చెప్పెను మత్తయి 8:12లో తిరుగుబాటుదారులు "వెలుపటి చీకటిలోనికి త్రోయబడుదురు" అని క్రీస్తు చెప్పెను. వేలుగంతటికి మరియు ప్రేమంతటికి మూలమైన వాని నుండి త్రోయబడుట - ఎంత భయంకరమైన విధి! అది "ఏడ్చుటకు మరియు పండ్లు కొరుకుటకు" స్థలము అని ఆశ్చర్యపోనవసరము లేదు (మత్తయి 22:13). దీనికి వ్యతిరేకంగా 1 థెస్సలొనీకయులకు 4:17, మనం "ఎల్లప్పుడు ప్రభువుతో ఉంటాము."

త్రోయబడినవారందరు **ఆయన ప్రభావమందలి మహిమనుండియు** నిషేధించబడతారు (యెషయా 2:10-22తో పోల్చండి). ఆయన శక్తి యొక్క మహిమ మరియు ఘనత తీర్పు తరువాత విధేయులు సంపూర్ణంగా అనుభవిస్తారు మరియు ఆనందిస్తారు, అవిధేయులు చూడలేరు ఎందుకంటే దేవుని సముఖమునుండి వారు పారద్రోలబడతారు.

వచనములు 8 మరియు 9లో చెప్పబడిన సంఘటనలు **ఆ దినమందు** - రెండవ రాకడ దినమందు, ప్రభువైన యేసు వచ్చినప్పుడు జరుగుతాయి. ఆ రాకడ వచ్చినప్పుడు, రెండు కారణాల కొరకు వస్తుంది.

మొదట, క్రీస్తు **తన పరిశుద్ధులయందు మహిమపరచబడతాడు.** మనము వచనము 7లో మండుచున్న అగ్నిని చూచిన విధంగా, యేసు ఆగమనం అద్భుతంగా ఉంటుంది (అపొ. 22:11తో పోల్చండి), మరియు ఆయన మహిమ ఆయన ప్రజల"లో" కూడా కనిపిస్తుందని ఈ వచనము చెప్తుంది. శక్తి మరియు మంచితనం యొక్క ప్రదర్శన ఉంటుంది, అది చివరికి ఆయన మహిమను ప్రతిబింబిస్తుంది (రోమా. 8:17; ఫిలిప్పీ. 3:21; 1 పేతు. 2:9తో పోల్చండి).

గ్రీకు పదము ἐνδοξάζω (*endoxazō*) అంటే "యందు మహిమపరచబడుట" అని అర్థం మరియు క్రొత్త నిబంధనలో కేవల ఇక్కడ మరియు వచనము 12లో కనబడుతుంది. "పరిశుద్ధులయందు [*en*]" అను పదసమూహంలో విభక్తి పునరావృతమౌతుంది (NIV). ఈ అసాధారణమైన పరిభాష ఈ ఖచ్చితమైన రూపంలో క్రొత్త నిబంధన యందు కేవలం ఇక్కడే ఏర్పడింది. దేవుని ప్రజలు ఆయన మహిమను ఎలా ప్రతిబింబిస్తారు, వారు "క్రీస్తు యేసునందు సృష్టింపబడిన ఆయన చేసిన పని" అని ఒత్తి చెప్తుంది (ఎఫెసీ. 2:10). దేవుని రూపకల్పనలో, "ఏమీ కానివారు" "ఏదో" అయ్యారు. వారు ఏంటో "పరలోకములో ప్రధానులు, అధికారులు కూడా" (ఎఫెసీ. 3:10) ఆ దినమందు అందరికీ తెలియపరచబడతారు, మరియు తమ సృష్టికర్త మహిమ ఆ దినమందు వారు ఎవరో ఉద్భవించబడుతుంది (గలతీ. 1:24; 1 యోహాను 3:2).[11]

రెండవదిగా, "ఆ దినమందు" **విశ్వసించినవారందరియందు** ఆయన **ప్రశంసింపబడతాడు.** "నమ్మినవారందరు," లేదా క్రైస్తవులను సూచిస్తుంది. వచనము

9లో అవిశ్వాసులు దేవుని సముఖమునుండి పారద్రోలబడతారు అని మనం చదువుతాము, "విశ్వాసులు" ఆయన మహిమను ప్రతి'బింబించుట మాత్రమే కాదు గానీ ఆయన ప్రసన్నతను బట్టి ఆశ్చర్యపోతారు. అనుకొన్న దానికంటే కూడా ఆయన ప్రసన్నత అమితమైనదిగా ఉంటుంది, కాబట్టి వారు భయముతో మరియు ఆశ్చర్యముతో నింపబడతారు. ఆయన మహిమను ప్రతి'బింబించే వారిలో మరియు ఆయన పట్ల ఆశ్చర్యపడే వారిలో థెస్సలొనీకయులు ఎందుకంటే వారు పౌలు యొక్క **సాక్ష్యమును** మరియు సందేశమును అంగీకరించారు (1 థెస్స. 2:13).

## విన్నపము (1:11, 12)

**[11-12]అందువలన మన దేవునియొక్కయు ప్రభువైన యేసు క్రీస్తుయొక్కయు కృపచొప్పున మీయందు మన ప్రభువైన యేసు నామమును, ఆయనయందు మీరును మహిమనొందునట్లు, మేలు చేయవలెనని మీలో కలుగు ప్రతి యాలోచనను, విశ్వాసయుక్తమైన ప్రతికార్యమును బలముతో సంపూర్ణము చేయుచు, మన దేవుడు తన పిలుపునకు మిమ్మును యోగ్యులుగా ఎంచునట్లు మీ కొరకు ఎల్లప్పుడును ప్రార్థించుచున్నాము.**

**వచనములు 11, 12.** థెస్సలొనీకయుల యొక్క చివరి సయోధ్యను పౌలు తన మనసులో ఎల్లప్పుడు ఉంచుకొన్నాడు, కాబట్టి ఆయన మరియు ఆయన సహహరులు **ఎల్లప్పుడు** వారి కొరకు ప్రార్థించిరి (1 థెస్స. 3:10; కొలస్సి. 1:9-12తో పోల్చండి). ప్రార్థన ప్రభావమును పౌలు మనసుపూర్వకంగా నమ్మాడు. ఈ సందర్భంలో థెస్సలొనీకయుల కొరకు ఆయన ప్రార్థన ఏంటంటే **మన దేవుడు తన పిలుపునకు మిమ్మును యోగ్యులుగా ఎంచునట్లు**. "తన పిలుపు" దేవునితో సమాధానపడుటకు ఆహ్వానం (2 కొరింథీ. 5:19), ఇది సువార్త సందేశంలో భాగంగా ఉంది (1 కొరింథీ. 1:26). "యోగ్యులంగా భావించబడుట" (వ. 5; 1 థెస్స. 2:12 చూడండి) అంటే ఆయన కృప ద్వారా దేవుని క్షమాపణను ఆనందించుట తద్వారా మనం పాపం వలన దోషులమైనప్పటికీ ఆయన మనలను యోగ్యులుగా చేస్తాడు. అయితే, "పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడచుకొంటే" అంటే మన పాపములను ఒప్పుకొని మరియు విడిచిపెడితే (1 యోహాను 1:8-10) తప్ప ఆయన ఇది చేయలేడు (ఎఫెసీ. 4:1). దేవుడు **మేలుచేయవలెనని కలుగు ప్రతియాలోచనను, విశ్వాసయుక్తమైన ప్రతి కార్యమును బలముతో సంపూర్ణము చేయును** అని పౌలు ప్రార్థించుచుండెను. వారి "ప్రతి మంచికార్యము" (NIV) ఆయన "బలము" ద్వారా గ్రహించబడుతుంది. "మంచితనం" అనేది ఆత్మ ఫలంలో ఒక భాగం (గలతీ. 5:22). ఆయన మరోసారి "విశ్వాసకార్యమును" గూర్చి చెప్పాడు, మరియు నిజమైన విశ్వాసముతో కూడిన దైవ కార్యములు చేసే ఫలమును తెస్తుందని మనకు మరోసారి జ్ఞాపకం చేయబడింది (1 థెస్స. 1:3). "బలముతో" ἐν δυνάμει (*en dunamei*) నుండి

వస్తుంది, అంటే "శక్తిలో" అని అర్థం. ఇది పరిశుద్ధాత్మ ద్వారా (1 థెస్స. 1:5) క్రీస్తుయందు దేవుని శక్తితో పోల్చాబడుతుంది (1 కొరింథీ. 1:24)."[12]

మనుష్యులు ప్రభువును అంగీకరించి మరియు ఆయన బోధనకు విధేయత చూపితే, వారిలో ఆయన **నామము మహిమనొందుతుంది** (యోహాను 17:10; గలతీ. 1:24). మరో వైపు, మన బోధకుడైన క్రీస్తు గొప్పతనం, ఆయన విధ్యార్థులమైన మనకు మహిమను తెస్తుంది (**ఆయనయందు మీరును**). ఆయన గొప్పతనం వలన మహిమ మనకు వస్తుంది. ఇవన్నీ **మన దేవునియొక్కయు ప్రభువైన యేసు క్రీస్తుయొక్కయు కృపచొప్పున** (అర్హత లేనివానిపై దయ చూపుట) సాధ్యమౌతాయి.

# అన్వయము

ఈ మొదటి అధ్యాయము యొక్క ప్రధాన అంశం ఏంటంటే "ప్రోత్సాహం." థెస్సలొనీక సంఘం హింసించబడింది మరియు విమర్శించబడింది మరియు ధైర్యపరచు మాటల అవసరతలో ఉన్నది. "మనం సత్యమును అంగీకరిస్తే మనకు ఈ హింసలు ఎందుకు?" అని, బహుశా కొంతమంది ఆశ్చర్యపడుతున్నారు.

పౌలు మరల థెస్సలొనీయుల యొద్ద నుండి వార్తను అందుకొన్నాడు ఆయన మొదటి పత్రిక వారు ఏ విధంగా అందుకొన్నారను దానిని గూర్చు పోలుకు ఒక అంతర్దృష్టి ఇచ్చింది. హింసలు ఇంకను సంఘమునకు వ్యతిరేకంగా విపరీతమైన కోపంతో ఉన్నాయని, రెండవ రాకడను గూర్చి వారికి ఇంకా అపార్థాలు ఉన్నాయని, వారు విశ్వాసంలో మరియు ప్రేమలో అభివృద్ధిచెందుతున్నారని పౌలు నేర్చుకొన్నాడు.

ఈ పత్రికలో ఆయన ఉద్దేశం ఏంటంటే రెండవ రాకడను గుర్చిన వారి యొక్క అపార్థమును సరిచేయుట మరియు క్రీస్తులో వారు అభివృద్ధిచెందుటకు ప్రోత్సాహము ఇచ్చుట.

## దేవుని నుండి మరియు క్రీస్తు నుండి ఆశీర్వాదములు (1:1, 2)

1 మరియు 2వ థెస్సలొనీకయులకు రెండు కూడా పౌలు, సీల, మరియు తిమోతీ వ్రాసినట్లుగా గుర్తించబడింది. స్పష్టంగా, పౌలు ప్రథమ రచయిత. సీల మరియు తిమోతి ఎందుకు చెప్పబడ్డారంటే వారు ఆయనతో ఉన్నారు, మరియు థెస్సలొనీయులకు వారు బాగుగా తెలియును.

దేవుని నుండియు, మరియు క్రీస్తు నుండియు దీవెనలు వస్తాయని పౌలు చెప్పాడు. మనకు ఉన్నటువంటి ఆత్మీయ అవసరతలను ఈ దీవెనలు తీర్చుతాయి.

*ఒక దైవ ప్రత్యక్షత మనకు తెలియజేస్తుంది.* ఈ పత్రికను పంపుటలో గల ఆయన అర్థం ఏంటంటే వారి పరిస్థితికితగినట్లుగా వారిని నడిపించడానికి వారు దైవ ప్రత్యక్షతను పొందుకున్నారు. పౌలు ద్వార, దేవుడు క్రొత్త నిబంధన ప్రామాణిక సూత్రంలో ఒక భాగమును వారికి ఇస్తున్నాడు.

*ఒక దైవ కృప మనలను నడిపిస్తుంది.* కృప తండ్రియైన దేవునినుండి మరియు యేసుక్రీస్తు నుండియు వస్తుందని పౌలు చెప్పాడు. వాస్తవంగా, మనకు కావలసిన కృప దేవుని ద్వారా మరియు క్రీస్తు ద్వారానే మనకు లభిస్తుంది.

కృప అంటే అనర్హమైన దయ. మనం దానిని సంపాదించలేకపోయిన లేదా పొందుకోలేకపోయిన ఆయన కృప ద్వారా మన పాపముల నుండి మనం రక్షించబడ్డాము. మనం దానికి యోగ్యులము కానప్పటికీ ఆయన కృప ద్వారా మనం రక్షణలో నిలబడియున్నాము. ఎంత గొప్ప ప్రోత్సాహకరమైన తలంపు!

*మనలను శాంతిపజేయు దైవిక శాంతి.* శాంతి అనునది తండ్రియైన దేవుని నుండి మరియు యేసు క్రీస్తు నుండి కలుగుతుందని పౌలు చెబుతున్నాడు. ఈ సమాధానం దేవుని కృపకు ఫలితంగా వస్తుంది. మనం దేవుని కృప ద్వారా రక్షించబడ్డాము; మరియు పర్యవసానంగా, సువార్తకు విధేయత చూపడం ద్వారా మనకు సమాధానం కలుగుతుంది (రోమా. 5:1) మరియు ప్రార్థన ద్వారా ఆచరణాత్మక సమాధానం కలుగుతుంది (ఫిలిప్పీ. 4:6).

మనకు దేవుని నుండి ఒక సందేశం కావాలి, మన పాపములకు కృప, మరియు అలసిన హృదయాలకు సమాధానం. ఈ లోపాలను దేవుడు మరియు క్రీస్తు తీర్చారు, మరియు విశ్వాసము ద్వార, మనం వాటిని పొందుకొని మరియు వాటిలో నడుస్తున్నాము. EC

## మరింత ప్రశంసనీయమైన లక్షణాలు (1:3, 4)

పౌలు పత్రికను ప్రారంభిస్తుండగా ఆయనను గూర్చి చెప్పుటకు సమయమును గడపకుండా, ఆయన మాట్లాడాలనుకొన్న అంశమును గూర్చి చర్చించే ముందు థెస్సలొనీయులను మెచ్చుకొనుటకు సమయమును కేటాయించెను. ఆయన హృదయంలో థెస్సలొనీయులు ఉన్నారు: "మేము . . . మిమ్ముమనుగూర్చి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము" (వ. 3); "మీ గురించి మేము . . . అతిశయంగా మాట్లాడుచున్నాము" (వ. 4); మరియు "మీ కొరకు ప్రార్థించుచున్నాము" (వ. 11).

వారి యొక్క ఆత్మీయ పరిస్థితి వారికి కృతజ్ఞతలు తెలుపుటకు స్ఫూర్తి నిచ్చింది అని చూపించుటకు "మేమెల్లప్పుడు మిమ్ముమనుగూర్చి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు బద్ధులమై యున్నాము" (వ.3) అను పదములను పౌలు ఉపయోగించెను. ఆయన "తగినట్లుగానే" వారికి కృతజ్ఞతలు తెలుపుచున్నట్లు ఆయన వివరించాడు. ఈ పదసమూహము పౌలు తెలుపుతున్న కృతజ్ఞత తగినదాని కంటే ఎక్కువ కాదు అని సూచిస్తుంది.

ఆయన థెస్సలొనీయులకు ఎందుకు కృతజ్ఞుడుగా ఉన్నాడు? వారిలో విశిష్ట లక్షణమును చూసాడు మనం కూడా మనలో వాటిని చూడాలి.

*బలంగా అభివృద్ధిచెందిన విశ్వాసము.* వారి విశ్వాసం అభివృద్ధిచెందింది (వ. 3).

వారు హింస ద్వారా చుట్టుముట్టబడినప్పటికీ, దేవుని యందు మరియు క్రీస్తు యందు విశ్వాసంలో వారు క్రమంగా అభివృద్ధిచెందారు.

మొదట పౌలు వారి విశ్వాసమును గూర్చి ఆందోళన చెందాడు (1 థెస్స. 3:2, 5) మరియు వారి విశ్వాసంలో లోపంగా ఉన్నవాటి కొరకు లోపం లేకుండా సహాయం చేయుటకొరకు మొదటి పత్రికను వ్రాసాడు (1 థెస్స. 3:10). ఇప్పుడు, కొంతసమయం తరువాత, ఆయన నిరీక్షించిన దానికంటే వారి విశ్వాసం అభివృద్ధిచెందుటనుబట్టి వాస్తవమైన వారి విశ్వాసము నిమిత్తమై కృతజ్ఞత తెలుపగలిగాడు. “బహుగా అభివృద్ధిచెందుచున్నది” అను క్రియ ఒక బలమైన సమ్మేళన క్రియగా క్రొత నిబంధనలో ఇక్కడ మాత్రమే కనబడుతుంది, నిజమైన ఒక ఆరోగ్యకరమైన మొక్క అభివృద్ధిని సూచిస్తుంది.

*అభివృద్ధిచెందిన ప్రేమ.* ఒకరియెడల మరొకని ప్రేమ విస్తరిస్తుంది (వ. 3). వారికి వ్రాసిన మునుపటి పత్రికలో ఒకనినొకడు ప్రేమించుకొనవలెనని ఆయన అడిగాడు, మరియు ఈ పత్రికలో వారి యొక్క అభివృద్ధినిబట్టి మెచ్చుకొంటున్నాడు.

వారు ప్రేమలో విస్తరించుట కూడా ఆయన ప్రార్థన ఫలితం (1 థెస్స. 3:12). ప్రేమ అనేది ప్రేమించుచున్న వానిలో దేవుని చిత్తమును చూస్తుంది, మరియు ఆ ఆత్మీయ సంఘంలో ప్రతియొక్కరి యెడల థెస్సలొనీయులు దీనిని చేసారు.వచనము యొక్క మొదటి భాగంలో “విస్తరించడం” అనేది “బహుగా అభివృద్ధి చెందుతుంది” శబ్దార్థం వేరుగా ఉంటుంది. “విస్తరించడం” అంటే అగ్నివలె “కమ్ముకోవడం” లేదా మార్గంలో ప్రతిదానిని వరద మూసినట్లు మూయడం. వారి ప్రేమ సహోదరులందరిని కమ్ముకొంది లేదా కమ్మినది.

*దృఢత్వం భయమును తిరస్కరిస్తుంది.* వారు హింసలన్నిటిలోను సహిస్తున్నారు (వ. 4). వచ్చినటువంటి హింసలు వారిని క్రిందకు లాగలేదు. వాటిలో కూడా వారు సహిస్తున్నారు.

హింసలలో కూడా వారి విశ్వాసమును బట్టి పౌలు సంఘములన్నిటిలో “గర్వంగా మాట్లాడగలిగాడు” లేదా “అతిశయించాడు” (NIV). “అతిశయం” అను పదము ఒత్తిచెప్పే సమ్మేళన పదం ఇలా చేయడం పౌలు యొక్క సంప్రదాయం కాకపోయినప్పటికీ, థెస్సలొనీయుల స్థితి చాలా విశిష్టమైనది కాబట్టి అలా చేయుటకు ప్రేరేపించబడ్డాడు.

వచనము 4లో “సహనం” అనేది ὑπομονή (*hupomonē*) అను గ్రీకు పదం. ఇది “క్రింది” అను విభక్తి నుండి మరియు “నిలిచియుండుట” అని క్రియ నుండి వచ్చి సమ్మేళన క్రియ రూపంలో ఉంది. అక్షరార్థంగా, “భారమైన బరువు క్రింద ఉండడం మరియు దాని యందు నమ్మకంగా ఉండడం” అని ఈ పదం సూచిస్తుంది. ఇది బలమైన బరువుల క్రింద అనగద్రొక్కబడి స్థిరముగా నిలబడు ఒక గాడిదపిల్ల చిత్రమును నాకు జ్ఞాపకం చేస్తుంది.

హింసలకు మరియు బాధలకు మధ్య వ్యత్యాసం ఏంటి? “హింసలు” అనగా

క్రీస్తుయందు విశ్వాసం ఉంచుట ద్వారా కలిగే శ్రమ. అవి మానసిక మరియు శారీరక బాధను కలిగియుంటుంది, ఎందుకంటే మనం క్రీస్తు కొరకు జీవించుటవలన. "బాధలు" అనగా సాధారణ పదం జీవితమునకు నొప్పి లేదా ఒత్తిడి కలిగించే దేనినైనా ఈ పదం సూచిస్తుంది.

థెస్సలొనీక సంఘం, విలువైన ఫలంవలె, హింసలలో మరియు బాధలలో ఇరుక్కుంది. వారు ప్రేమ అను సువాసనతో విశ్వాసమను రసమును పొందుకొన్నారు. పౌలు, తన పత్రికలో, ఒత్తిడివల్ల ఉత్పత్తియైన విశ్వాసం, ప్రేమ మరియు ఓర్పు అను దానిపై దృష్టిపెట్టినంతగా విషాదంపై పెట్టలేదు.

ఒకవేళ ఈ సంఘమును నీవు స్థాపించినట్లైతే, వారి యొక్క ఆత్మీయ అభివృద్ధిని బట్టి కూడా శ్రద్ధ కలిగియుండేవాడివి. వారు విశ్వాసంలో బహుగా అభివృద్ధిచెందుతున్నారు, ఎదుటివానియెడల చూపు ప్రేమలో విస్తరించుచున్నారు, మరియు హింసలలో ఓర్పు కలిగియుంటున్నారను సమాచారం మీకు ఒక గొప్ప ప్రోత్సాహం. మనమెరిగిన నమ్మకమైన క్రైస్తవులను కూడా అదే మార్గంలో ప్రోత్సహిద్దాం. అదనంగా, మన జీవితంలో కూడా అలాటి విశిష్ట లక్షణాలను కలిగియున్నామని నిశ్చయత కలిగియుందాము. EC

## ఓర్పు: దేవుని న్యాయమైన తీర్పునకు సూచన (1:4, 5)

అధ్యాయము 1లో తీర్పు అనేది ప్రాముఖ్యమైన అంశము. వచనములు 4 మరియు 5లో హింసను ఓర్చుకొనుట "దేవుని న్యాయమైన తీర్పునకు స్పష్టమైన సూచన" అని పౌలు వ్రాసాడు. ఈ భావన మనలను అయోమయపరుస్తుంది. "ఆగుము, పౌలు, మీరు వెనక్కి రాలేదా? ఈ శ్రమలన్నీ దేవుడు మనలను మర్చిపోయాడని చూపించవా? అని చెప్పాలనుకొంటాము" వాస్తవంగా, జవాబు "కాదు!"

క్రీస్తు అతని యెదుట చేసినట్లుగా పౌలు ప్రశ్నించాడు. క్రీస్తు వలన కలుగు హింసలు దేవుని చేత దీవించబడ్డాము అనడానికి సూచన. అని శ్రమలు దీవెనలు అని చెప్పడానికి కాదు. బదులుగా పౌలు మరియు యేసు మనసులోనున్న విధంగా ఇది క్రీస్తు కొరకు శ్రమ. మనం వాటిని సహించినప్పుడే అవి మనకు దీవెనలు. మనం అలా చేసినప్పుడు, దేవుని రాజ్యమునకు యోగ్యులంగా" మనం యెంచబడతాము (వ. 5), లేదా యేసు చెప్పినట్లుగా, "పరలోకమందు మీ ఫలము అధికమగును" (మత్తయి 5:12).

ఈ భావన ఇక్కడ - మరియు - ఇప్పుడే అనుదానిని అప్పుడు - మరియు - అక్కడ అనుదానితో బేధం కలిగిస్తుంది. ఇప్పుడు - మరియు - ఇక్కడ ప్రకారంగా, యేసు చెప్పెను, "ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి' వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించితిరి" (యోహాను 3:19). ఈ లోకంలో, క్రీస్తు శత్రుత్వమును ఎదుర్కొన్నాడు మరియు క్రైస్తవులు కూడా

శత్రుత్వమును ఎదుర్కొంటారు. క్రైస్తవులు నిజాయితీగా ఉండాలి, ఇతర ప్రజల ఆస్తిని గౌరవించాలి, లైంగికంగా స్వచ్ఛంగా ఉండాలి, మరియు అసభ్య హాస్యంలో నిమగ్నమవ్వకుండా లేదా అలాటి సంభాషణలో పాలుపొందకుండా సంపూర్ణ చర్చను నిర్వహించాలి. క్రైస్తవులంగా, సమాజ ఆకర్షణలకు వ్యతిరేకంగా జీవించాలి, మరియు దీనిద్వార, మన జీవితాలు అప్పుడు - మరియు - అక్కడను గూర్చిసాక్ష్యమిస్తుంది.

అప్పుడు - మరియు - అక్కడ, లేదా పరలోకం మనం కోరుకొనేది. విశ్వాసం ద్వారా, అన్నియు కూడా మారిపోతాయని మనకు తెలుసు మరియు పరలోకంలో మనం శత్రుత్వమును ఎదుర్కొనము. మనం అంగీకారమును మరియు మన లోకంలో ఉండుటను ఆనందిస్తాము.

మనం ఆయన కొరకు హింసింపబడినప్పుడు, మనకు క్రీస్తు యందు నిరీక్షణ ఉన్నదని మనం తెలుసుకొన్నప్పుడు, పాత్రలు తలక్రిందులవ్వడం కొరకు మనం ఎదురుచూస్తాము (వవ. 6, 7; లూకా 16:25 చూడండి). హింసించేవారు, పశ్చాత్తాపపడితే తప్ప, తీర్పును పొందుకొంటారు. క్రీస్తు కొరకు హింసింపబడేవారు మాత్రం వారి బహుమతిని పొందుకొంటారు. వారు పరలోకంలో ఆదరించబడతారు. EE

## దేవుని కోణంలో నుండి (1:5-8)

ఒక చర్చి యొక్క దిక్సూచి ఇలా ఉంది, "దేవుని కోణంలో విద్య." ఇక్కడ, వారు సహిస్తున్నటువంటి శ్రమను గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు. థెస్సలొనీకయులు ఈ హింసలను "దేవుని కోణంలో" నుండి చూచుటకు ఆయన అనుమతించాడని మనం చెప్పవచ్చు.

దానిని గూర్చి ఆయన ఏమి చెప్తున్నాడు? ఎప్పుడైతే మనము దేవుని కోణంలో హింసలను చూస్తామో, మనం దానిని దత్తతు తీసుకొనే కోణంలో మనం చూస్తాము.

*దేవుడు హింసలను అనుమతిస్తాడు.* హింస అనేది "దేవుని న్యాయమైన తీర్పు" అని పౌలు చెప్పాడు. క్రైస్తవులు శ్రమలను ఎదుర్కొనకుండా దుష్ట శక్తులను ఎదురించడానికి గొప్ప యుద్ధాన్ని ఎలా చేపడతారు? క్రైస్తవ స్వభావమును ఇచ్చిన తరువాత, హింస అనేది అంతర్నిర్మిత అనుభవం.

*హింస అనేది గుణమును కట్టుటకు సాధనం.* అంటే, హింసలలోగుండా జీవించడం దేవుని రాజ్యమునకు మనలను యోగ్యులంగా చేస్తుంది. ఘర్షణ మన సంకల్పంలో వృద్ధిని కలుగజేయడానికి కరణమౌతుంది, మరియు సంకల్పంలో వృద్ధి ఫలంగా గుణంలో అభివృద్ధి వస్తుంది. పౌలు యొక్క ప్రకటన బాధలలో సహనం కలిగియుండడం పరిపక్వమును వృద్ధిచేస్తుందని సూచిస్తుంది.

మన కోణంలో, ఏదిఏమైనా శ్రమలను తప్పించుకోవాలి. అయితే, క్రొత్త నిబంధన ప్రకారంగా, క్రీస్తును వెంబడించడం గుణమును కట్టుకోవడం. మన నీతిగా శ్రమపొందితే, మనం యేసును అనుకరించడం. George MacDonald (1824-1905) యేసు శ్రమలను గూర్చి ఒకసారి చెప్పాడు, "ఆయన సహోదరులు ఎలా ఉండాలని ఆయన

అనుకున్నాడో అదే విధంగా ఆయన తన సహోదరుల మధ్య ఉన్నాడు."[13]

*హింసనుగూర్చి మాట్లాడినప్పుడు దేవునిదే చివరి మాట.* దేవుని ప్రజలను హింసించిన వారిమీదికి దేవుడు శిక్ష రప్పిస్తాడని మనం నిశ్చయిత కలిగి యుండవచ్చు. దేవుడు తన ప్రపంచంపై నియంత్రణను కోల్పోలేదు. చివరికి నీతి జయిస్తుంది.

హింస అనేది జీవితం యొక్క నిజం. అందుచేత, దానిని మనం ఎలా చూస్తున్నాం? మనం తక్కువ శ్రమల కొరకు వేడుకుంటున్నామా లేదా ఎక్కువ శ్రమల కొరకు వేడుకొంటున్నామా? ఆయన యెదుటకు మనం ఆగ్రహంతో వస్తున్నామా లేక అనందంతో వస్తున్నామా? మనం దేవుని దృష్టితో శ్రమలను చూస్తే, గొప్ప విశ్వాసమునిచ్చే పరిస్థితి అని మనం చూడగలం. EC

## ఆయన రాకడకు అర్థం (1:5-10)

ఆయన రాకడను హింస అను అంశమును జత చేసి క్రీస్తు రాకడను గూర్చి పౌలు మాట్లాడడం మొదలుపెట్టాడు. దేవుడు ఆయన ప్రజలను వ్యతిరేకించిన వారి విషయమై వ్యవహరించుటకు కడవరి సమయము యేసు రాకడ సమయము.

క్రీస్తు యొక్క రెండవ రాకడ క్రొత్త నిబంధనలో మూడు నామవాచకాలతో చెప్పబడింది "apocalypse" (ἀποκάλυψις, *apokalupsis*), "parousia" (παρουσία, *parousia*), మరియు "epiphany" (ἐπιφάνεια, *epiphaneia*). "Apocalypse" అంటే దాగి ఉన్న దానిని వెల్లడిపరచుట లేదా బహిర్గతపరచుట, "parousia" అంటే "సముఖములోనికి రావడం" (1 థెస్స. 2:19), మరియు "epiphany" అంటే "ప్రత్యక్షత" (2 థెస్స. 2:8).

ఆయన రాకడను గూర్చి చూద్దాం. యేసు రాకడ ఏమి తెస్తుంది?

*ఉపశమన సమయం.* హింసల చేత బాధనొందు వారికి క్రీస్తు రాకడ విశ్రాంతిని తెస్తుంది. ఆయన వచ్చునప్పుడు, శ్రమలన్నీ భూతకాలంలో జరిగినవిగా ఉంటాయి, మరియు క్రీస్తులో గొప్ప ఐక్యత ఏర్పడుతుంది.

"విశ్రాంతి"కి గ్రీకు పదం ἄνεσις (*anesis*), అంటే ఒకడు విల్లు యొక్క తీగెను క్రిందికి లాగినట్లు "ఉద్రిక్తత నుండి ఉపశమనం" లేదా "ఒత్తిడి నుండి విశ్రాంతి" (2 కొరింథీ. 2:13; 7:5; 8:13).

*ప్రతీకార సమయం.* ప్రభువును తిరస్కరించిన వారికి ప్రభువు రాకడ ప్రతీకారం తెస్తుంది. ఆయన సముఖము నుండి మరియు ఆయనను వెంబడించువారి యెదుట నుండి వారు పారద్రోలబడతారు. ఇది ప్రభువు యొక్క ప్రతీకార సమయం.

ఆయన వచ్చునప్పుడు, ప్రపంచం రెండు గుంపులవుతుంది: ఆయన రాకడలో ఆదరించుబడువారు మరియు దాని ద్వారా నశించబడువారు. సమస్త జనములు ఆయన యెదుట నిలబడతారు మరియు వారు నశించినవారిగా మరియు రక్షించబడినవారిగా విభజించబడతారు అని యేసు చెప్పెను (మత్తయి

25:31-46). EC

## ఈ న్యాయమైన తీర్పు జరుగుతుంది (1:6-8)

క్రీస్తు వచ్చినప్పుడు, దేవుడు ఒక గొప్ప తలక్రిందుల్ని తెస్తాడు. బాధపెట్టినవారిని ఆయన బాధపెడతాడు . . . మరియు . . . బాధపడిన వారికి విశ్రాంతిని ఇస్తాడు. ఇవి ఎలా ఉంటాయి?

*ఒక బయల్పాటు ఉంటుంది.* ఇప్పుడు దాచబడినవన్నీ బహిరంగపరచబడతాయి. ఇప్పుడు మనం యేసును చూడలేము, కానీ అప్పుడు మనం ఆయనను చూడగలము.

*యేసు పరలోకము నుండి ప్రత్యక్షపరచబడతాడు.* యేసు పరలోకమునకు ఆరోహణమై వెళ్లినప్పుడు, శిష్యులు అక్కడ ఆశ్చర్యముతో నిలబడ్డారు. అప్పుడు దూతలు చెప్పారు, "గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని" దూతలు చెప్పిరి (అపొ. 1:11). 1 థెస్సలొనీకయులకు 1:10లో, "ఆయన కుమారుడైన యేసు పరలోకమునుండి వచ్చునని యెదురు చూడుమని" పౌలు సంఘమునకు చెప్పాడు. క్రీస్తు వచ్చినప్పుడు, ఆయన పరలోకము నుండి వచ్చుట మనం చూస్తాము.

*యేసు "ఆయన శక్తిగల దూతలతో ఉంటాడు".* దూతలు "పరిశుద్ధులు" (1 థెస్స. 3:13; మార్కు 8:38 చూడండి). ఈ దూతలు "శక్తిగలవని" పౌలు వివరించాడు. స్పష్టంగా, క్రీస్తు, సారథికి మరియు దూతలకు మధ్య, ఆ సైనిక దళం అదృశ్యంగా ఉంటుంది.

*యేసు "అగ్నిజ్వాలలలో" ప్రత్యక్షమౌతాడు.* దేవుని ప్రసన్నతను అగ్ని కూడా వెంబడిస్తుంది. నిర్గమకాండము 3:2లో దేవుడు మోషేకు కనబడినప్పుడు, ఆయన మండుచున్న పొదలో ప్రత్యక్షమయ్యాడు. యెషయా 66:15 యెహోవా తీర్పు తీర్చుటకు వస్తున్నాడు: "ఆలకించుడి, మహాకోపముతో ప్రతికారము చేయుటకును, అగ్నిజ్వాలలతో గద్దించుటకును యెహోవా అగ్నిరూపముగా వచ్చుచున్నాడు ఆయన రథములు తుఫాను వలె త్వరపడుచున్నవి" అని చెప్పెను.

అగ్ని రెండు ఆలోచనలను కలిగియుంది. మొదట, మహత్వమునకు చిహ్నంగా ఉంది. అది రాజుతో వస్తుంది. రెండవదిగా, అది తీర్పును, తిరుగుబాటుదారులకు ప్రతీకార న్యాయమును తెలియజేస్తుంది. యెషయా కూడా వ్రాసాడు, "ప్రభువు తీర్పు అగ్ని ద్వారా అమలుపరుస్తాడు." మరల మలకీ 3:2లో, అగ్నిచేత లోహమును మెరుగుపరచువానితో యెహోవా పోల్చబడ్డాడు. కంసాలి అగ్ని మలినమును తీసివేస్తుంది.

ఒకరోజు వస్తుంది యేసు మరల వస్తాడు. పరలోక సైన్యంతో ఆయన దిగివస్తాడు

మరియు ఆయన న్యాయమైన తీర్పును జరిగిస్తాడు. దేవుని న్యాయమైన తీర్పు భయభక్తులతో జీవించినవారికి గొప్ప దినంగా ఉంటుంది. క్రీస్తు కొరకు శ్రమలను సహించిన వారు పరలోక ఫలమును పొందుకొంటారు. అయితే, దేవుని ప్రజలకు ఇబ్బంది కలిగించిన వారు కంసాలి అగ్ని తీవ్రతను అనుభవిస్తారు. యేసు మరల వచ్చినప్పుడు, ఆయన మనలో ఏమి కనుగొంటాడు? మనం ఆయన బహుమతిని పొందుకొంటామా, లేదా దేవుని ఉగ్రతను అనుభవిస్తామా? EE

## యేసు వచ్చినప్పుడు (1:5-10)

ఈ శ్రమపొందిన క్రైస్తవులను క్రీస్తు రెండవ రాకడను గూర్చిన శుభవార్త చెప్పి పౌలు ప్రోత్సహించినప్పుడు, ఆయన క్రొత్త నిబంధనలో క్రీస్తు రాకడకు గల స్పష్టమైన చిత్రమును ఇస్తున్నాడు. ఆయన తన అంగరక్షకుడిగా ఆయన రాకడను, ఆయన వచ్చుచున్న స్థానమును, మరియు ఆయన చుట్టూ వ్యాపించిన దానిని వివరించాడు. ఆయన రాకడ ఒక ప్రకటన, దాచబడిన దానిని ప్రత్యక్షపరచటం అని పౌలు చెప్పాడు. ఇది బహిర్గతం లేదా ప్రదర్శించబడుతుంది.

ఆయన రాకడ ఎలా ఉంటుంది అనుదానిని గూర్చి మనస్సులో ఒక చిత్రమును ఈ వాక్యభాగం ఇస్తుంది.

*పరలోకము నుండి . . . ఆయన వస్తాడు.* వచ్చువాడు, దైవత్వంగల యేసు. ఆయన భూలోక పరిచర్య ముగింపులో, ఆయన పరలోకంలోకి తిరిగి వెళ్లిపోయాడు (అపో. 1:11), మరియు క్రైస్తవ యుగం ముగింపులో ఆయన మరల పరలోకం నుండి తిరిగి వస్తాడు. దేవుని కుడిపార్శ్వమందు కూర్చుండువాడే వచ్చువాడు.

*శక్తిగల దుతలతో . . . ఆయన వస్తాడు.* యేసు ఒక్కడే రాడు. దూతల సమూహముతో వస్తాడు, మరియు భూలోకమునకు తీర్పు తీర్చుటలో వారు ఆయనకు సహాయము చేయుచున్నప్పుడు వారు ఆయన శక్తిని ప్రసారము చేస్తారు (మత్తయి 25:31-33). దూతల యొక్క పని ద్వితీయమైనది; ప్రభువుకు సహాయకులవలె పని చేస్తారు.

వారు అడిగిన దానిని ఒకవేళ చేయాలనుకొంటే వారు *శక్తిగల* దూతలు కావాలి: శాశ్వత తీర్పును కొనసాగించాలంటే వారు ప్రభువుకు సహకారులుగా ఉండాలి. ఈ దూతలు క్రీస్తు యొక్క శక్తిని ప్రత్యక్షపరుస్తాయి, మరియు ఆయన యొక్క దైవత్వమును మరియు గౌరవమును అవి చూపిస్తాయి. ప్రభువు వారికిచ్చిన శక్తితో దేవుని ఆజ్ఞను వేగపరుస్తాయి. వారి పాత్రను సంపూర్ణం చేయుటలో, ఆయన యొక్క మహిమను వారు ప్రతిబింబిస్తాయి.

*మండుచున్న అగ్నితో . . . ఆయన వస్తాడు.* ఆయన మహిమ మరియు ఘనత అగ్ని ద్వారా తెలియజేయబడుతుంది. బహుశా, ఆయన అగ్ని దుస్తులను కలిగియుంటాడు, లేదా బహుశా మండుచున్న మేఘాలు ఆయన్ను చుట్టుముడతాయి.

*శాశ్వత తీర్పరిగా . . . ఆయన వస్తాడు.* ఆయన వచ్చుటకు గల కారణాలలో ఒకటి ఏంటంటే దేవుని జ్ఞానమును తిరస్కరించిన వారిని మరియు సువార్తకు విధేయత చూపుటకు తిరస్కరించిన వారి పట్ల ప్రతీకారం తీర్చుకొనుటకు వస్తున్నాడు.

సువార్త అనేది సమాచారం కంటే, ఒక కథ కంటే, లేదా సలహా కంటే ఎక్కువ అని గమనించగలం. ఆజ్ఞ యొక్క స్వభావం దానికి కలదు.

ప్రభువు రాకడలో దుష్టులను శిక్షించడం ప్రధానమైన కారణం కాదు. ఆయన తన సొంతవారిని చేర్చుకొనడానికి వస్తాడు. ఆయనను తిరస్కరించిన వారికి తీర్పు అనేది ప్రధాన కారణము అనగా రక్షించబడిన వారికి శాశ్వత విముక్తికి పరాధీనంగా (subservient) ఉంటుంది. ఆయన రాకడ క్రైస్తవ యుగమును ఖరారు చేస్తుంది. ఆయన రాకడను నిత్యత్వం వెంబడిస్తుంది. బైబిలును మూడు పదసంబంధాలతో సంగ్రహంగా చెప్పవచ్చు: "ఆయన వస్తున్నాడు; ఆయన వచ్చాడు; ఆయన తిరిగి వస్తున్నాడు."

థెస్సలొనీకయులు క్రీస్తు రాకడను ప్రకాశవంతమైన రాకడగా చూడాలని పౌలు ఆశించాడు, ఎందుకంటే అలాటి చిత్రం వారికి ఆదరణను మరియు ప్రోత్సాహమును తెస్తుంది. ఆయన రాకడను మనం ఎలా చూస్తాం? EC

## విధేయుల భవిష్యత్తు (1:9, 10)

అవిధేయులు దేనిని అనుభావిస్తారో చెప్పబడిన తదుపరి, నీతిమంతుల భవిష్యత్తును గూర్చి పౌలు మాట్లాడాడు. విమోచించబడిన వారికి రెండవ రాకడ ఎలా ఉంటుంది?

*వారు ప్రభువును మహిమపరుస్తారు.* వారిని నిత్యగృహములోకి పోగుచేసినప్పుడు విమోచించబడినవారి చేత యేసు మహిమపరచబడతాడు, ఆశ్చర్యపరచబడతాడు, స్తుతింపబడతాడు. విభక్తి "లో" (యందు) అనేది "మహిమపరచబడతాడు" అను క్రియకు ముందు జతచేయబడింది, అలాగే క్రియ తరువాత కూడా ఒంటరిగా నిలబడుతుంది. వేరే మాటలలో, ప్రభువు మహిమ పరిశుద్ధులలో కనబడుతుందని పౌలు ఒక దిగ్భ్రమపరచే స్వత్వ ప్రతిపాదన చేస్తున్నాడు (యోహాను 17:1; ఎఫెసీ. 2:7తో పోల్చండి). మరో మాటల్లో, విమోచించబడినవారు, ఎవరియందైతే - వారు రక్తముచే విమోచించబడ్డారో - ప్రభువు మహిమను కనుపరుస్తారు.

*వారు దేవుని మహిమలో పాల్గొంటారు.* విమోచించబడిన వారితో యేసు తన మహిమను పంచుకొంటాడు. మనం వెంబడించిన ప్రభువు మహిమను మనం పొందుకొంటాము. వేరే చోట్ల, క్రైస్తవుల్లో కనబడే మహిమను గూర్చి పౌలు మాట్లాడాడు (రోమా. 8:18; కొలస్సి. 3:4; 1 పేతురు 4:13). క్రైస్తవులు ఈ జీవితంలోనే ప్రభువు మహిమలో పాలుపొందుకొనేవారిగా, మరియు క్రీస్తుతో వారికున్న బంధమును బట్టి క్రీస్తు మహిమలో ఎదగడం పౌలు చూసాడు (2 కొరింథీ. 3:15-18; 4:4-6). ఆయన

రాకడ సమయంలో, ఆయన మహిమను మరింతగా పొందుకొంటారు.

*వారి విశ్వాసనేరవేర్పును వారు అనుభవిస్తారు.* మన విశ్వాసం కొన పైపు, ముగింపు పైపు చూస్తుంది. పౌలు యొక్క సాక్ష్యం అందుకొనబడింది, విశ్వసించబడింది, మరియు ఆ సాక్ష్యమునకు వారి అంగీకారం ఆయన రాకడలో ముగుస్తుంది.

*వారు వారి యొక్క నిత్యగృహంలోకి ప్రవేశిస్తారు.* ఈ వచనంలో పౌలు యుగాలకు అంతిమ ఘట్టమును చూసాడు, దేవుని ఎల్లప్పుడు చూసిన శాశ్వతమైన కారణమునకు ముగింపు.

క్రైస్తవులు దేవుని ప్రణాళికలో అంతిమ, మహిమకరమైన భాగమును అనుభవిస్తారు. దేవుడు చేసిన ప్రతి ఒక్కదానిలో ఈ సంఘటన ఉంటుంది. దేవుని చేతిపనిని మనం పరలోకంలో, మన చుట్టూనున్న ప్రకృతిలో, మరియు ప్రతి మనిషిలో చూసాము; కానీ ఆయన ప్రణాళికకు ముగింపు ఎలా ఉంటుందో మనం ఊహించగలమా? EC

## అవిధేయుల గమ్యం (1:6-10)

క్రీస్తుకు అవిధేయులుగా ఉన్నవారికి ఆయన వచ్చినప్పుడు ఏమి జరుగుతుందో ఒక గ్రాఫిక్ చిత్రం ఇవ్వబడింది. అవిధేయులలో దేవునిని ఎరుగని వారు ఉంటారు ఎందుకంటే వారు తమ మనసులో నుండి ఆ జ్ఞానమును త్రోసివేసారు మరియు సువార్తకు విధేయత చూపకూడదు అనుకొన్న వారుకూడా ఉంటారు. ఈ ప్రజలు ప్రభువు యొక్క ప్రతీకార తీవ్రతను పొందుకొంటారు.

*వారు శిక్షను అనుభవిస్తారు.* నిత్యశ్రమలను గూర్చి చెప్పుటకు ఇవి సాధారణ పదాలు. క్రైస్తవులను హింసించినవారు, వారు ఇచ్చినదానితో సమానంగా అందుకొంటారు. వారు శ్రమలను అందజేశారు; ఆయన వచ్చినప్పుడు, వారు దానిని పొందుకొంటారు.

*వారు నిత్యనాశనమునకు గురౌతారు.* "నిత్యము"పై దృష్టి పెట్టాలి. అది నిరంతరం దేవుని నుండి వేరుపరచే కార్యం. శిక్ష "నాశనం"గా వివరించబడింది. ఉనికిలో నుండి తాత్కాలికంగా విరమించుకోవడం అను ఆలోచన ఉపయోగించిన పదంలో లేదు. "నిత్య నాశనం" అను పదసమూహము క్రొత్త నిబంధనలో కేవలం ఇక్కడే అగుపడుతుంది, నిత్యజీవమునకు వ్యతిరేకంగా పనిచేస్తుంది.

*ప్రభువు సముఖము నుండి నిత్యనాశనమునకు వారు గురౌతారు.* ప్రభువు సముఖము నుండి మరియు ఆయన శక్తి యొక్క మహిమ నుండి వెలివేయబడడం అంటే ఎలా ఉంటుందో మానవులు గ్రహించలేరు. నీతిమంతులు ప్రభువుతో సహవాసంలోకి ప్రవేశిస్తారు, మరియు అనీతిమంతులు సహవాసం నుండి శాశ్వతంగా పారద్రోలబడతారు.

కొన్ని నౌకాశ్రయాలు సంవత్సరం పొడుగునా పనిచేస్తాయి. ఇతరత్రా శీతాకాలంలో

మంచుతో చుట్టుముట్టి ఉంటాయి. మాంట్రియల్ (Montreal), కెనడా (Canada) లాటి నౌకాశ్రయాలలో, మంచుగడ్డలు సంభవించబోతున్నప్పుడు ఓడలను పోర్ట్ (port) నుండి బయటకు తీసుకురమ్మని నౌకసారథులను అధికారులు తొందరపెడతారు. ఒకవేళ అతడు ఆలస్యం చేస్తే, విడిచిపెట్టలేడు. అతడు వెళ్లుటకు అవకాశము ఉన్నప్పుడు ఆ ప్రయోజనమును పొందుకొనుటకు తిరస్కరిస్తే, ఆయన పొందవలసినది పొందుతాడు. అందుచేత, నిత్యనాశనం రెండు సత్యాలను సూచిస్తుంది: దేవుని సహనం శాశ్వతంగా ఉండదు, మరియు మారుమనసు పొందే అవకాశం పరిమితంగా ఉంటుంది.[14]

దేవుని వాక్కులన్నిటిలో ఈ చిత్రం వలె గంభీరమైనది ఏదీలేదు. శిలువ చాలా భయంకరమైనది ఎందుకంటే దేవుని నుండి శాశ్వతతంగా వేరుచేయబడడం విషాదమైనది. చివరికి, రక్షణకు ఒకేఒక్క మార్గమును, సువార్తను తిరస్కరించిన వారిని దేవుడు కూడా తిరస్కరిస్తాడు. EC

## ఒకరికొరకొకరు ప్రార్థించడం (1:11, 12)

పౌలు ప్రార్థన చేయుచుండగా, దానిని విని మరియు తలలు వంచి పౌలుతో కూడా ప్రార్థించితే ఎలా ఉంటుందో ఆలోచించాలి. ఎంత గౌరవంగా ఉంటుందో! ఆయన ప్రార్థించినదానిని గూర్చి ఆయన ఏమి చెప్పాడో చూడడం తరువాత ఉత్తమమైన అంశం.

ఈ రెండు వచనములలో, థెస్సలొనీకయుల నిమిత్తము ప్రార్థించుచున్నానని ఆయన చెప్పాడు. తరచుగా వారి నిమిత్తం పత్యేక ప్రార్థన చేసాడు. వారి కొరకు ఎల్లప్పుడు ఆయన ఎంత ఎక్కువగా ప్రార్థించాడో, ఇది ప్రాముఖ్యమైన ప్రార్థన కావచ్చు. వారి కొరకు చేయదగిన గొప్ప విన్నపములను ఆయన చేసాడు. ఖచ్చితంగా, ఈ విన్నపాలు ఒకరికొరకొకరు చేయవలసినటువంటివి.

*మన సహోదరులు వారి పిలుపునకు యోగ్యులుగా ఉండాలి.* వారు క్రైస్తవులుగా మారినప్పుడు వారు అందుకున్న పిలుపునకు తగినట్లుగా థెస్సలొనీకయులు ఉండుట దేవుడు ఎంచాడని పౌలు ప్రార్థించాడు. విమోచించబడినవారుగా పవిత్రంగా జీవించుట కొరకు సువార్త ద్వారా వారు పిలువబడ్డారు. ఆ పిలుపుకు సామరస్యంగా వారు నడుచుకొనాలని పౌలు ఆశించాడు. మన సహోదరుల కొరకు మన ప్రార్థన కూడా అలానే ఉండాలి.

*సహోదరుల విశ్వాసం ద్వారా ప్రేరేపింపబడిన విన్నపములు నేరవేర్చబడాలి.* వారి తెలిపైన కోరికలను దేవుడు నెరవేర్చాలని పౌలు ప్రార్థించాడు. దేవుని మంచితనం గూర్చి కాదు కానీ థెస్సలొనీకయుల మంచితనము గూర్చి. ఈ వాక్యమును ఈ విధంగా అనువదించవచ్చు, “మంచి చేయుటకు కలిగియున్న మంచి నిశ్చయత అంతటిని నెరవేర్చుము.” మంచితనము యొక్క ప్రతి కోరిక మరియు విశ్వాసము యొక్క ప్రతి కార్యము దేవుని శక్తి ద్వారా సమాధానం రావాలని ఆయన

కోరుకొన్నాడు.

దేవునికి ఈ పరిశుద్ధ విన్నపంలో మంచితనం, విశ్వాసం, మరియు దేవుని శక్తి కలిసియుండుట మనం చూస్తాం. దేవుడు తన ప్రణాళికలను నెరవేర్చడానికి వారిలో పనిచేస్తున్నాడని, మరియు ఆయన ప్రజల యొక్క విన్నపములకు ఆయన సమాధానమిస్తాడనిఈ విధమైన విన్నపము అభ్యర్థిస్తుంది.

*వారి ద్వారా క్రీస్తు మహిమపరచబడతాడు.* థెస్సలొనీకయుల ద్వారా క్రీస్తు మహిమపరచబడాలని మరియు వారు ఆయన మహిమలో పాలుపొందాలని పౌలు ప్రార్థించాడు. వాస్తవానికి, "పేరు," మనిషి మొత్తాన్ని గూర్చి వివరిస్తుంది, కాబట్టి ప్రభువు "నామమును" మహిమపరచుట అంటే ప్రభువు వ్యక్తి ఎలా ఉంటాడో ప్రపంచమునకు చూపించుట. క్రీస్తు మహిమ రెండు దిశలలో జరగడం పౌలు చూసాడు - క్రైస్తవులు క్రీస్తును మహిమపరుస్తున్నారు, ఆయన కొరకు జీవిస్తుండగా వారు ఆయన మహిమలో పాలుపొందుతున్నారు.

ఎంత అర్థవంతమైన ప్రార్థన ఇది! ఆత్మీయ అవసరాలు దీని ద్వారా కప్పబడతాయి: యోగ్యమైన నడవడి, క్రైస్తవుల కోరికలు మరియు క్రీస్తు మహిమపరచుటలో ఆశ్చర్యం మరియు ఆయన మహిమలో పాలుపొందటం. మన సహోదరుల కొరకు ఈ విధమైన ప్రార్థన చేద్దాం, మరియు మన కొరకు కూడా ఈ విధమైన ప్రార్థన చేయమని మన సహోదరులను కోరదాం. EC

## కష్ట సమయంలో నమ్మకత్వం (1:1-12)

మనం క్రైస్తవులంగా మారిన తదుపరి మన మొదటి అనుభవాల గురించి మనం ఆలోచనచేస్తే, ఉత్సాహం, కృతజ్ఞత, మరియు ప్రేమ అనేవి మన మొదటి కొన్ని గంటలు లేక రోజులలో ముఖ్యమైన భాగాలు. అవి ఆనందించే దీవెనలు. అవి మన నూతన జీవితాలు కొనసాగడానికి ప్రేరణను కలిగిస్తాయి.

బహుశా మనలో కొంతమందికి ఇతరులు మనలను ఏ విధంగా చూస్తారోనన్న భయం కలిగేది, మరియు బహుశా కొంతమంది అపహాస్యం మరియు తిరస్కరణను అనుభవించారు. ఈ ప్రతికూల ప్రభావాలు మరియు అవి తెచ్చే నిరుత్సాహంతో మనం ఏ విధంగా వ్యవహరించాలి అనేది మనం నేర్చుకోవాలి. కొంతమంది ఇంకను క్రీస్తు పట్ల వారి నిబద్ధతకు అలాటి స్పందనలే ఇస్తున్నారు.

"అత్యంత దుఃఖం," "అత్యంత వ్యతిరేకత," మరియు "బాధలు" అనేవి థెస్సలొనీక క్రైస్తవుల యొక్క అనుభవాలలో భాగం (1 థెస్స. 1:6; 2:2, 14). ఎందుకు? ఎందుకంటే ఆ నగరంలో వారు ఇతరుల కంటే వేరు. ఈ క్రైస్తవుల గృహాలలో విగ్రహాలు ఇక లేవు. అన్య పూజారుల సలహాలు వారు ఇక ఎదురుచూడటలేదు. ఆలయ బలుల నుండి మరియు పవిత్ర ఊరేగింపుల నుండి వారు తప్పుకొన్నారు. వారి పొరుగువారు మరియు వారి రక్తసంబంధుల రక్తసంబంధమును, హక్కులను, మరియు సౌకర్యాలను కొట్టివేయుట ద్వారా - వారి శరీరములను గాయపరచుట ద్వారా వారి విశ్వాసమును

నాశనం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ నూతన శిష్యులకు, క్రైస్తవ స్వతంత్రం అంటే సామాజికంగా వెళ్లగొట్టబడినవారు - పరదేశులుగా, బానిసలుగా లేదా కుష్ఠులుగా పరిగణింపబడతారు.

క్రైస్తవులుగా ఉండడం వలన కొంతమంది తిరస్కరింపబడ్డారు. వారు అపహాస్యం చేయబడ్డారు లేదా దేవుని మార్గంలో జీవించుట వలన అవమానపరచబడ్డారు. ఒకవేళ ఎవరైనా క్రైస్తవులుగా మారుదామనుకొంటే, తిరస్కరింపు అను ఆలోచన వారిని ఇబ్బందిపెడుతుంది.

ఈ పరిస్థితిలో దేవుడు ప్రజలకు ఎటువంటి ప్రోత్సాహమును ఇస్తాడు? వారు 2 థెస్సలొనీక వంటి ఒక పత్రిక ద్వారా సహాయం పొందుకొంటారు. ఇక్కడ దేవుడు శ్రమపొందుతున్న క్రైస్తవులతో తన జ్ఞానమును పంచుకొంటున్నాడు. ఒకవేళ మనం దేవుడు నిర్వహించే మార్గాలను గూర్చి ఈ ప్రాముఖ్యమైన సత్యాలను నేర్చుకొంటే, శ్రమల్లో మనమందరం ప్రోత్సాహపరచబడుతాం.

*ఆయన బిడ్డల వలె దేవుడు మనకు విలువనిస్తాడు* (1:1-4). దేవుడు తన పిల్లలను గౌరవిస్తాడు మరియు క్రైస్తవ స్వభావము యొక్క విలువను ఒత్తి చెప్తాడు. పొరుగుదేశాలతో అనుగ్రహం కోల్పోయినట్లు చేసినవారికి మరియు ఇప్పుడు వ్యతిరేకులుగా పరిగణింపబడినవారికి, దేవుడు మరియు యేసు “కృపను” మరియు “సమాధానమును” ఇచ్చెను. వారి పరలోకపు తండ్రి మరియు వారి రక్షకుడు వారి యొక్క పరిస్థితిని గురించి తెలిసేయున్నారు మరియు వారి యొక్క సంక్షేమమును గూర్చి శ్రద్ధ వహిస్తున్నారు. వారి ఉపాధ్యాయుల యొక్క శుభములు ఈ ప్రేమను మరియు శ్రద్ధను ప్రతిబింబిస్తున్నాయి.

సమస్యాత్మక ప్రాణాలు వారి పట్ల దేవుని ప్రేమనుగూర్చి తెలిసుకోవలసిన అవసరత ఉంది మరియు వారి సహోదరులకు తెలియజేసిన శుభములలో కూడా వారు జ్ఞాపకము చేయబడ్డారు: “దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. దేవుడు నిన్ను మెచ్చుకుంటున్నాడు మనకు ఉత్తమైనది దేవుడు కావాలనుకొంటున్నాడు. తండ్రికి మరియు కుమారునికి వారి హృదయాలలో మనలను గూర్చిన ఆసక్తి ఉంటుంది.” శ్రమపొందుతున్న పరిశుద్ధులను ప్రేమించు సహోదరులు మరియు సహోదరీలు ప్రోత్సహించగలుగుతారు. మనం ఈ ఆలోచనలను మనకు మనం కూడా వినాలి. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు!

దేవుడు వారి క్రైస్తవ గుణమునకు విలువనిస్తున్నాడని సమస్యాత్మకంగా ఉన్నవారు కూడా తెలుసుకోవలసిన అవసరత ఉంది. ప్రేమ మరియు విశ్వాసము అనునవి నిజమైన విలువలు, ఆస్తుల కంటే మరియు శారీరక జీవితము కంటే కూడా గొప్ప విలువ కలిగినవి. అభివృద్ధికలిగే ప్రేమ మరియు నమ్మకము బాధలలో మరియు భక్తిహీనుల అవమానములలో అభివృద్ధి చెందుతాయి. ఈ లక్షణాలన్నీ క్లిష్ట పరిస్థితుల్లో కూడా భక్తిపరులుగా ఉండేలా సహాయం చేస్తుంది.

*మన హింసకులతో దేవుడు విచారిస్తాడు* (1:5-10). హింసింపబడినవారు ఈ

విధంగా అడిగియుండవచ్చు, "నీతిమంతులు ఎందుకు శ్రమ పొందుతారు మరియు దుర్నీతిపరులు పొందరు?" ఇది యోబుకు ఒక అనుమానం (యోబు 21:7-16). దేవుని న్యాయమును గూర్చి అర్థంచేసికొనుటకు కీర్తనాకారుడు పోరాడాడు (కీర్తనలు. 13:1; 22:1-5; 73:16). ఈనాటి క్రైస్తవులు దీనితో పోరాడుతున్నారు. అన్యాయం అనేది ఇతరులను అసహ్యించుకోవడానికి మరియు దేవునిని తిరస్కరించడానికి కారణమౌతుంది. అందుచేత, ఈ విషయమును జాగ్రతగా పరిశోధించాలి.

ఈ సమస్యపై దేవుని ఉద్దేశమును మనం అర్థం చేసుకోవాలని ప్రయత్నిస్తే, అధ్యాయము 1లో వివరించబడిన రెండు సత్యాలను గూర్చి తెలుసుకోవచ్చు. మొదట, దేవుడు హింసకులతో విచారించి మరియు న్యాయమును ఇస్తాడు. దేవుని మార్గములను అంగీకరించని వారు శిక్షించబడతారు. దేవుని ప్రజలను హింసించిన వారు కూడా దీనిలో ఉన్నారు.

దేవుని న్యాయమైన తీర్పు మారుమనస్సుపొందని హింసకులపై వస్తుంది. వారిని వేరుపరచి మరియు వారిని శిక్షించే శక్తి దేవునికి ఉంది. ఆయనను తిరస్కరించుటను వారు ఎన్నుకున్నారు, ఫలితంగా శాశ్వతంగా దేవుని దీవెనలు లేకుండా ఉంటారు. ఒకేఒక్క రక్షకుడైన యేసును తిరస్కరించుట ద్వారా, ఆయన రక్షణను వారు తిరస్కరిస్తారు . . . అందుచేత, క్షమాపణ అడుగుటకంటే వారు దేవునికి మరియు ఆయన దీవెనలకు దూరమౌతారు.

రెండవదిగా, దేవుడు బాధపడినవారికి విశ్రాంతిని ఇస్తాడు. వారికి బాధనుండి విడుదల ఎంత ఖచ్చితమో హింసకులకు శిక్ష అంతే ఖచ్చితం. ఆయన తన పిల్లలను శాశ్వతంగా దీవించే శక్తి ఆయనకు ఉంది. ఆయనయందు విశ్వాసముంచువారికి - ఆయన మహా శక్తి - పాపం నుండియు మరియు దాని శాశ్వత పరిణామాల నుండియు తప్పించే రక్షణ శక్తికి ప్రవేశం ఉంటుంది! మరియు ఈ రోజు నుండి ముగింపు లేకుండా చివర వరకు కూడా ఆయన ఆదరణను పొందుకొనే ప్రవేశం ఉంటుంది! యేసుక్రీస్తులో విశ్వాసం ఉంచుట ద్వారా నిందించబడినవారికి ఎంత గొప్ప విమోచన!

*దేవుడు తన సేవ కొరకు మనల్ని సిద్ధపరుస్తాడు* (1:11, 12). దేవుని సహాయం ద్వారా హింసింపబడిన పరిశుద్ధులకు నెరవేర్చే జీవితాలు ఉండవచ్చు. ఆయనకు సేవ చేయుట కొరకు మరియు మన నిత్యజీవితంలో మంచితనమును ప్రచురపరచుటలో కావలసినవి దేవుడు సమకూర్చుతాడు. మనకు శక్తి ఉంది - దేవుని శక్తి. మనం హింసను ఎదుర్కొన్నప్పుడు ఆయన శక్తిని ప్రదర్శించడానికి ఆయన సహాయం చేసేవాడు.

మనం దేవుని సేవకులము గనుక మనం రక్షించబడ్డాము అని మనం అనుకోకూడదు; మనం రక్షించబడ్డాము గనుక మనం సేవకులం. మన జీవితంలో దేవుని పని ప్రతిబింబించడానికి దేవుని చేత ఉపయోగించబడుటకు కొరకు సిద్ధపరచు ఆయన కృపకు మరియు దీవెనలకు మనం కృతజ్ఞులంగా ఉండాలి. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని

వరమే. అది క్రియల వలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సత్ క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము . . ." అని పౌలు ఎఫెసీయులకు జ్ఞాపకం చేసాడు (ఎఫెసీ. 2:8-10). ఇది ఎందుకంటే "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింప నియ్యుడి" (మత్తయి 5:16).

ఫలమేంటి? బాధల్లో కూడా క్రైస్తవులు భక్తిపరులుగా జీవిచడం వారు చూచినప్పుడు దేవుడు ఎలా ప్రవర్తిస్తాడో మరియు యేసులో ఎలా ప్రవర్తించాడో మనం చూస్తాం. ఇది యేసుకు మహిమ మరియు కీర్తి.

*ముగింపు.* క్రైస్తవ జీవితం తలక్రిందుల జీవితం. సాతానుకు సేవ చేసే వ్యక్తి దేవుని వైపు విధేయతతో తిరుగుతాడు, మరియు ఆయన క్షమించబడ్డాడు. యేసు రాకడ కూడా గొప్ప మార్పును తెస్తుంది. ఆదరణ పొందినవారు బాధపడతారు, మరియు బాధనొందిన వారు ఆదరణపొందుతారు. దేవుని వైపు ఉన్నవారు మాత్రం నిజంగా విలువైన జీవితాలు జీవించినట్లుగా చూపించబడతారు.

శ్రమనొందుతున్న పరిశుద్ధులకు ఎంత గొప్ప సందేశం! మనం యేసును వెంబడించుట వలన అవమానింపబడితే ఇది గొప్ప గౌరవార్థం అని మనం తెలుసుకోవాలి. ఇది ట్రోఫీలు, ఫలకాలు మరియు విద్యా డిగ్రీలు మరియు మన పేర్లు ముద్రించబడుట లేదా వెలుగులో చూపించుకొనుటకంటే ఇవి విలువైనవి. మనం ఈ ప్రపంచానికి ప్రభువైనవాని మహిమ మరియు ఘనతలో పాలుపొందుతాము!

మనం మంచి చేసినప్పుడు కూడా బాధనుభవిస్తే, దేవుడు ఆదరణను ఇస్తాడు. అన్యాయంగా బాధపడేవారికి మనం సహాయం చేసినప్పుడు, మనం వారితో కూడా ఈ ఆదరణను పొందుకొంటాం. నిత్యత్వంలో మనకు గౌరవ ప్రదమైన జీవితం లభిస్తుందని మనం తెలుసుకొన్నప్పుడు, ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఇప్పుడు ఉపయోగకరమైన జీవితం జీవించవచ్చు. TP

---

సూచనలు

[1]A. T. Robertson, The *Epistles of Paul*, vol. 4, *Word Pictures in the New Testament* (Nashville: Broadman Press, 1931), 41. [2]C. F. Hogg and W. E. Vine, *The Epistles of Paul the Apostle to the Thessalonians* (Shreveport, La.: Lambert Publishing Co., 1977), 218. [3]Robert L. Thomas, "2 Thessalonians," in *The Expositor's Bible Commentary*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan, 1978), 11:309. [4]F. F. Bruce, *1 & 2 Thessalonians*, Word Biblical Commentary, vol. 45 (Waco, Tex.: Word Books, 1982), 149. [5]David J. Williams, *1 and 2 Thessalonians*, New International Biblical Commentary: New Testament Series, vol. 12 (Peabody, Mass.: Hendrickson Publishers, 1992), 113-14. [6]Thomas,

312. [7]Hogg and Vine, 231. [8]Robertson, 44. [9]J. E. Frame, *A Critical and Exegetical Commentary on the Epistles of St. Paul to the Thessalonians*, The International Critical Commentary (New York: Charles Scribner's Sons, 1912; reprint, Edinburgh: T. & T. Clark, 1988), 234. [10]Marvin R. Vincent, *Word Studies in the New Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1946), 4:61.

[11]Williams, 117. [12]Robertson, 46. [13]George MacDonald, *Unspoken Sermons*, Series One, "The Hands of the Father" (http://www.johannesen.com/SermonsSeries1.htm); Internet; accessed 22 May 2008. [14]Ronald A. Ward, *1 & 2 Thessalonians* (Waco, Tex.: Word Books, 1973), 147.